GHMC
GREATER HYDERABAD MUNICIPAL CORPORATION
hmda
Growing Global
TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

క్రైమ్ THE మిర్రర్®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
సోమవారం 23 -06-2025 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్



# మూడున్నరేళ్లలో రాష్ట్రంలో 20 లక్షల ఇండ్లు కట్టించి తీరుతాం



### ఆగస్టు 15 నాటికి భూభారతి కింద వచ్చిన న్యాయమైన దరఖాస్తులన్నింటిని పరిష్కరించి రైతులకు స్వాతంత్రం కల్పిస్తాం

**నకిరేకల్ క్రైమ్ మిర్రర్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా మొదటి విడతన నాలుగున్నర లక్షల ఇళ్లు నిర్మిస్తున్నామని, ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇండ్లు చొప్పున రానున్న మూడున్నర ఏళ్లలో రాష్ట్రవ్యాప్తంగా 20 లక్షల ఇందిరమ్మ ఇండ్లు కట్టిస్తామని రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఆదివారం మంత్రి నల్గొండ జిల్లా, నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలోని మినీ స్టేడియంలో నిర్వహించిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా

మిగతా 2లో






# ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న తుక్కుగూడ మున్సిపల్ కమిషనర్

- రావిర్యాలలో స్పీడ్ బ్రేకర్లు వేసారు, సూచిక బోర్డులు మారిచారు
- స్పీడ్ బ్రేకర్లు కనిపించక ఇద్దరికి తీవ్ర గాయాలు ,ఒకరికి కాలువిరిగింది
- కమిషనర్ వాణి రెడ్డిపై ఆదిభట్ల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన శ్రీకాంత్
- నిర్లక్ష్యం వహిస్తున్న కమిషనర్ వాణి రెడ్డిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు

2లో


నిఘా వ్యవస్థ నిద్రిస్తే క్రైమ్ మిర్రర్ కాపు కాస్తుంది.

# రాష్ట్ర పరువు తీస్తున్న రేవంత్

- మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి
- బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నేతలు

8లో

బడంగ్‌పేట, జూన్ 22 : సీఎం రేవంత్‌రెడ్డి తెలంగాణ రాష్ట్ర పరువు తీస్తున్నారని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి ఎద్దేవా చేశారు. మహేశ్వరం మండలంలోని మన్నాన్‌పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నేత మర్యాద రాఘవేందర్‌రెడ్డితోపాటు వందలాది మంది కార్యకర్తలు ఆమె సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరగా.. వారికి గులాబీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి సభాస్థలికి వచ్చి మాట్లాడుతూ.. రేవంత్‌రెడ్డి అధికారం కోసం అమలుకాని హామీలిస్తూ రాష్ట్ర ఆత్మగౌరవాన్ని బజారుకు ఈడుస్తున్నారన్నారు.పింఛన్లను రూ.నాలుగు వేలకు పెంచకుండా.. మహిళలకు రూ.2,500 ఇస్తామని ఇవ్వకుండా ప్రజలను మోసం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇందిరమ్మ ఇండ్లు



# మూడున్నరేళ్లలో రాష్ట్రంలో 20 లక్షల ఇండ్లు కట్టించి తీరుతాం



(మొదటి పేజీ తరువాయి)

హాజరయ్యారు ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ భూభారతి అమలులో భాగంగా, రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన రెవెన్యూ సదస్సులలో 8 లక్షల,60,000 దరఖాస్తులు వచ్చాయని, ఆగస్టు 15 నాటికి వీటిలో న్యాయమైన వాటిని పరిష్కరించి రైతులకు స్వతంత్రాన్ని కల్పించాలన్న లక్ష్యంతో పని చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇళ్ల ఇస్తాం లబ్ధిదారులు 400-600 చదరపు అడుగులో ఇల్లు నిర్మించుకోవాలి. గతంలో చేపట్టి మొండిగోడలు దర్శనమిస్తున్న ఇళ్లకు పారదర్శకంగా లబ్ధిదారులను ఎంపిక చేయాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించిన మంత్రి.భూభారతి చట్టం భూములున్న ఆసాములకు చుట్టమయింది. భూభారతిపై నిర్వహించిన రెవెన్యూ సదస్సుల్లో రాష్ట్రవ్యాప్తంగా ఎనిమిది లక్షల అరవై వేల దరఖాస్తులు వచ్చాయి. రాబోయే వారం రోజుల్లో వీటన్నిటిని కంప్యూటరైజ్ చేసి న్యాయమైన సమస్యలన్నింటిని ఆగస్టు 15లోగా పరిష్కరిస్తాము. భూభారతి ద్వారా పూర్తి ప్రక్షాళన చేసి రైతులకు న్యాయం చేస్తాం. ఆగస్టు 15 నాటికి రైతులకు భూముల విషయంలో స్వాతంత్రం కల్పిస్తాం. రాష్ట్రప్రభుత్వం ప్రత్యేకించి ప్రజాపాలన ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, 500 రూపాయలకు ఎల్పిజి పథకం, రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద పరిమితిని 10 లక్షల కు పెంచాం ఉగాది నుండి సన్నబియాన్ని పంపిణీ చేస్తున్నాం. సంవత్సరంలోపే 60000 మందికి ఉద్యోగాలు ఇచ్చాము. ఇందిరమ్మ ఇండ్లు, భూభారతి, రైతు భరోసా ఇచ్చిన ఘనత తమది ఎకరాకు 12000/- రైతుభరోసా పెంచాము. తొమ్మిది రోజుల్లో 9000 కోట్ల రూపాయలు రైతుల ఖాతాలలో జమయ్యాయి. శాంతిభద్రతలు కాపాడడంలో ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంది. నల్గొండ జిల్లాలోని ఇరిగేషన్ ప్రాజెక్టులను గత ప్రభుత్వం పట్టించుకోలేదు.

### ఎస్.ఎల్.బి.సిని చేపట్టలేదు.

ప్రజలు గత ప్రభుత్వానికి ఇప్పటి ప్రభుత్వానికి తేడాను గమనించాలి. ఏభద్రాచలంలోని రాముల వారి గుడికి వంద ఓట్లు ఇస్తామని గత ప్రభుత్వం 100 పైసలు కూడా ఇవ్వలేదు. తమ ప్రభుత్వం 85 నుండి 90 కోట్ల రూపాయలు ఇచ్చాము. నకిరేకల్ శాసనసభ్యులు కోరిన విధంగా వారం రోజుల్లో రామన్న పేట , నకిరేకల్ తహసిల్దార్ కార్యాలయాలకు భవనాలను మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేస్తాం. రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ ధరణి స్థానంలో భూభారతి తెచ్చిన ఘనత ప్రభుత్వానిది అధికార యంత్రాంగం ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేయాలి రాష్ట్రంలో అడిగిన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు వస్తాయి అవసరమైతే నిబంధనలు సడలించాలి.

### ప్రతి పేదవాడికి ఇల్లు రావాలి.

ప్రజా ప్రతినిధులు ఎల్లప్పుడూ ప్రజల్లోనే ఉండాలి. సన్న బియ్యం,రైతు భరోసా,భీమా ,అన్నింటిపట్ల ప్రజల్లో సంతోషం వ్యక్తమవుతున్నది రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను విజయవంతం చేయాలి. సమావేశానికి అధ్యక్షత వహించిన



నకిరేకల్ శాసనసభ్యుల వేముల వీరేశం మాట్లాడుతూ రామన్నపేట ,నకిరేకల్ మండలాలకు తహసిల్దార్ కార్యాలయాల భవనాలు మంజూరు చేయాలని, కట్టంగూర్ లో ప్రభుత్వ భూమి సమస్యను పరిష్కరించాలని కోరారు. భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గత 10 ఏళ్లలో ఒక్క ఇల్లు కట్టలేదు అను నిత్యం తమ ప్రభుత్వం ప్రజల్లో ఉంటూ ప్రజా పాలనకు అర్థం చెబుతున్నది జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ స్వర్గీయ ప్రధాని ఇందిరాగాంధీ పిలుపునిచ్చిన గరీబీ హఠావో కు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నది. పేదరికం తొలగించేందుకు భూ భారతి వచ్చింది. భూ సమస్యల పరిష్కారానికి వచ్చిన అన్ని దరఖాస్తులు ఆగస్టు 15 లోగా పరిష్కరిస్తాం పేదవాడి కడుపు నింపేందుకు ప్రభుత్వం సన్న బియ్యం ఇస్తున్నది పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్ల జాబితా తయారు చేసాం

### ఎలాంటి రాజకీయ జోక్యం లేదు

ఇండ్లు వచ్చిన లబ్ధిదారులు 30 రోజుల్లో ఇండ్లు మొదలు పెట్టాలి 4 విడతల్లో ఇందిరమ్మ ఇండ్ల బిల్లులు చెల్లిస్తాం మండల స్థాయిలో స్టీల్ ,సిమెంట్ తదితరాలకు ధరల నియంత్రణ కమిటీ వేశాం ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, శాసనమండలి సభ్యులు శంకర్ నాయక్, నెల్లికంటి సత్యం, శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, కుంభం అనిల్ కుమార్ రెడ్డి ,మందుల సామేలు, శాసనమండలి మాజీ చైర్మన్ నేతి విద్యాసాగర్, రెవిన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్ తదితరులు మాట్లాడారు.

### ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు మాట్లాడుతూ:

ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు మాట్లాడుతూ లబ్ధిదారు పుష్ప సన్న బియ్యం తినేందుకు మా ఇంటికొచ్చిన ఎం ఎల్ ఏ వీరేశం మా ఇల్లు చూసి చలించిపోయి ఇందిరమ్మ ఇళ్ల ఇచ్చారు మా లాంటి పేదలను గుర్తించి ఇల్లు ఇవ్వడం సంతోషం పుట్టింటికల్లా కలగానే మిగులుతుంది అనుకున్నా. నా కల నెరవేరినందుకు సంతోషంగా ఉంది భద్రమ్మ మరో లబ్ధిదారు నాకు ఇందిరమ్మ ఇళ్ల వచ్చినందుకు సంతోషంగా ఉంది బేస్మెంట్,స్లాబ్ 2 బిల్లులు వచ్చాయినా ఇల్లు ప్లాస్టీరింగ్ జరుగుతున్నది వెలిమినేడు సునీత చాలా రోజుల తర్వాత నా ఇంటి కల నెరవేరింది ఈ ప్రభుత్వం వచ్చాక ఇల్లు వచ్చింది గతంలో అనేక సార్లు దరఖాస్తులు ఇచ్చి విసిగిపోయిన ఇల్లు ఇచ్చినందుకు ఎం ఎల్ ఏ కు ధన్యవాదాలు. అనంతరం మంత్రి, శాసనమండలి చైర్మన్, ఇతర ప్రజాప్రతినిధులు, జిల్లా కలెక్టర్లు, లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు పంపిణీ చేశారు.యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు, రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇన్చార్జి అదనపు కలెక్టర్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమీత్, ఆర్ డి ఓ వై. అశోక్ రెడ్డి, గృహ నిర్మాణ శాఖ పిడి రాజకుమార్, జెడ్పి సీఈవో శ్రీనివాసరావు, మండలాల అధికారులు,ప్రజాప్రతి నిధులు ,తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.



## ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న తుక్కుగూడ మున్సిపల్ కమిషనర్

**మహేశ్వరం ప్రతినిధి (క్రైమ్ మిర్రర్):** తుక్కుగూడ మున్సిపాలిటీ పరిధిలో రావిర్యాలలో ప్రధాన రహదారులపై స్పీడ్ బ్రేకర్లు లేక ప్రమాదాలు జరుగుతున్నాయని వరుస కథనాలుగా క్రైమ్ మిర్రర్ దినపత్రికలో ప్రచురణ చేస్తే స్పందించిన కమిషనర్ వాణి రెడ్డి ఓ కాంట్రాక్టర్ కు అప్పచెప్పడంతో అతను ఇష్టానుసారంగా స్పీడ్ బ్రేకర్లు వేసి చేతులు దులుపుకున్నారు.ప్రమాదం జరిగే స్థలాన్ని వదిలి ఇతర ప్రాంతాల్లో స్పీడ్ బ్రేకర్లు వేసి వాహనదారుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నడు.పలుమార్లు కమిషనర్ కు ఫిర్యాదులు చేసిన పెడ పెడుతుందని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.వెంటనే స్పందించి స్పీడ్ బ్రేకర్లు వేసిన వాటి దగ్గర సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని ప్రజలు,వాహన దారులు కోరుతున్నారు. ఇకనైన కమిషనర్ స్పందించకంటే మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తామని గ్రామ యువకులు,ప్రజా ప్రతినిధులు,ప్రజలు కమిషనర్ ను ఎచ్చరించారు.

## 'మాస్' రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా గోదా మల్లికార్జున్ గౌడ్ నియామకం

**క్రైమ్ మిర్రర్, నాగోల్ :** మన ఆలోచన సాధన సమితి (మాస్) రాష్ట్ర స్థాయిలో కీలక నియామకాలు ఆదివారం జరిగాయి. మాస్ ప్రధాన కార్యాలయం నాగోల్లో అధ్యక్షులు కటకం నర్సింగ్ రావు గారి నేతృత్వంలో నిర్వహించిన రాష్ట్ర కార్యవర్గ తొలి సమావేశంలో గోదా మల్లికార్జున్ గౌడ్ గారు రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు గడ్డం నరసింహ గౌడ్, దొంత ఆనందం నేత, పూస నరసింహ బెస్త తదితరులు పాల్గొన్నారు. రాష్ట్ర కమిటీ సభ్యులకు నియామక పత్రాలు అందజేసిన అనంతరం గోదా మల్లికార్జున్ గౌడ్ నియామక పత్రాన్ని రాష్ట్ర అధ్యక్షులు కటకం నర్సింగ్ రావు చేతుల మీదుగా స్వీకరించారు. ఈ సందర్భంగా గోదా మల్లికార్జున్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు అప్పగించినందుకు మాస్ వ్యవస్థాపకులు మరియు గౌరవ అధ్యక్షులకు కృతజ్ఞతలు. గ్రామీణ ప్రాంతాల్లో బీసీ కులాల మధ్య సఖ్యతను పెంపొందించడం, రాజకీయ, ఆర్థిక, సామాజిక అభివృద్ధికి కృషి చేయడమే లక్ష్యం. నా వంతు పాత్రను నిబద్ధతతో నిర్వర్తిస్తాను అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాస్ రాష్ట్ర కమిటీ సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# రాయగిరి లో కె ఎం ఆర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

ముఖ్య అతిథులుగా జిల్లా డీసీపీ అక్షాంష్ యాదవ్

**భువనగిరి క్రైమ్ మిర్రర్: యాదాద్రి భువనగిరి జిల్లా:** భువనగిరి మున్సిపల్ పరిధిలో గల గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఆదివారం రోజున గ్రామ వాస్తవ్యుడు కేఎంఆర్ సురక్ష మల్టీస్పెషల్టి హాస్పిటల్ అధినేత కాయితి వెంకట్ రెడ్డి, డా. కె. మణికాంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరానికి ముఖ్య అతిథులుగా యాదాద్రి భువనగిరి జిల్లా డీసీపీ అక్షాంశ యాదవ్ యాదవ్ హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ ఇలాంటి ఉచిత వైద్య శిబిరం నిర్వహించినందుకు కేఎంఆర్ సురక్ష మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ యాజమాన్యానికి డాక్టర్స్ను అభినందించారు.అనంతరంవీటిని ప్రజలు సద్వినియోగం చేసుకొని కోరారు.ఈ సందర్భంగా డాక్టర్ కే మణికాంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించి ఉన్నత చదువుల కొరకు హైదరాబాద్ కి వెళ్లి ఒక డాక్టర్ గా పట్టా పొంది సొంతంగా జిల్లా కేంద్రం లో కేఎంఆర్ సురక్ష హాస్పిటల్ ఏర్పాటు చేసుకుని కార్పొరేట్ స్థాయిలో 24 గంటల అందుబాటులో తక్కువ ఖర్చుతో గ్రామ మరియు జిల్లాప్రజలకు మంచి వైద్యం అందిస్తున్నామని అన్నారు. నా సొంత గ్రామములో ఉచిత వైద్య శిబిరం నిర్వహించినందుకు చాలా సంతోషంగా ఉందని తెలిపారు.దాదాపుగా మండలంలోని కూనూరు, బాలం పల్లి, కేసారం రాయగిరి, దాదాపుగా 300 మందికి వైద్య పరీక్షలు అందించామని, అవసరం ఉన్నవారికి ఈసీజీ,ఉచిత రక్త పరీక్ష షుగర్ పరీక్షలు మరియు బిపి కంటి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశామని తెలిపారు. అనంతరం వారిని పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో కాయితీ అనీష్ రెడ్డి, రిటైర్డ్ హెడ్మాస్టర్ కాయితీ హనుమంత్ రెడ్డి, అవస్తి రాజేంద్ర ప్రసాద్ దత్తాయి పల్లి మాజీ సర్పంచ్ నుచ్చు రమేష్, మదర్ డైరీ మాజీ డైరెక్టర్, ఒగ్గు బిక్షపతి కె.వెంకటరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ చింతల కృష్ణయ్య,కాంగ్రెస్ నాయకులు పల్లెర్ల యాదగిరి,మాజీ సర్పంచ్ కళ్లెం బాల్ నరసయ్య,రవీందర్, వైద్యులు డాక్టర్ కే మణికాంత్ రెడ్డి ఎంబిబిఎస్ ఎం డి జనరల్ మెడిసిన్,డాక్టర్ ఎం.ఆర్పిత రెడ్డి, ఎంబిబిఎస్ ఎం డి పీడియాట్రిక్స్, డాక్టర్ పి.మేఘనాశ్రీ ఎంబిబిఎస్ ఎం ఎస్ ఆప్తమాలజీ, డాక్టర్ టి దుర్గాప్రసాద్ ఎంబీబీఎస్ ఎంఎస్ జనరల్ సర్జరీ,డాక్టర్ ఎం.లక్ష్మణ్ ఎంబిబిఎస్ ఎంఎస్ జనరల్ మెడిసిన్, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.






# రేవంత్ సర్కార్ గ్రామీణ ప్రాంతా రజకుల అభివృద్ధికై కృషిచేయాలి ? గోపి రజక

ఇండ్లు లేని వృత్తిదారులకు డబుల్ బెడ్రూంలు ఇవ్వాలి ? రవీందర్

గతంలో కేటాయించిన 450 కోట్లు రిలీజ్ చేయాలి ? అశోక్

**కొడంగల్, (క్రైమ్ మిర్రర్):** తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 11 సం.లు కావస్తున్నా ఎక్కడేసిన గొంగడి అక్కడే అన్నట్టు రజకుల బతుకులు ఉన్నాయని గోపి రజక అన్నారు. వికారాబాద్ జిల్లా కోడంగల్ మండలం అన్నారం గ్రామంలో ఆదివారం తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి జిల్లా అధ్యక్షులు సిహెచ్ రవీందర్, వెంకటేష్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక , అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు సాయిలు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ 45 సం.లు నిండిన రజక వృత్తిదారులకు పెంఛన్ సదుపాయం, అకాల మరణం చెందిన ఇంటి యజమాని కుటుంబానికి 10 లక్షల జీవిత బీమా, హెల్త్ కార్డులు, నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. ప్రభుత్వం వృత్తి నైపుణ్యంలో మెలకువలు నేర్పించి షరతులు లేని బ్యాంక్ రుణాల కింద 2 లక్షలు ఇచ్చి వృత్తిని ప్రోత్సాహించాలని కోరారు.గత ప్రభుత్వం బడ్జెట్లో కేటాయించిన 450 కోట్లు రిలీజ్ చేసి ఈ ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. జిల్లా అధ్యక్షులు సిహెచ్ రవీందర్ మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ఎకర భూమి కేటాయించి ధోభీఘాట్లు మరియు కమ్యూనిటీ హాల్ ను ఏర్పాటు చేయాలని వారన్నారు. రేవంత్ సర్కార్ ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులో వృత్తిదారులకు ప్రాధాన్యత కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సి.అశోక్ , జిల్లా సంయుక్త కార్యదర్శి సిహెచ్ వెంకటప్ప,కోడంగల్ కన్వీనర్ సిహెచ్ మోహన్,బిచ్చాల్ మొగులయ్య, డిస్ రాములు, ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటయ్య, టెంట్ హౌస్ పాండు,బంధ్యప్ప, శ్రీకాంత్, రాములు,చంద్రప్ప, భీమన్న,సి హెచ్,మొగులయ్య, లక్ష్మణ్,రాము రత్నమ్మ,మాణెమ్మ , నర్సమ్మ,రవి, అశోక్,కాశప్ప,మల్లప్ప, మెకానిక్ కాశప్ప, సాయిలు, శ్రీను, అనీల్, సురేష్,కె.రాములు,పరిగి రమేష్, రాములు, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.









# లైన్స్ క్లబ్ ఆఫ్ సహస్ర ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగ దినోత్సవ వేడుకలు...

మానసిక ప్రశాంతతకు యోగ ఎంతో ఉపయోగ పడుతుంది....

సహస్ర అధ్యక్షురాలు సిరందాసు శివపార్వతి.....

**దేవరకొండ టౌన్ జూన్ 22 క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:**లైన్స్ క్లబ్ ఆఫ్ సహస్ర దేవరకొండ ఆధ్వర్యంలో శనివారం రోజు జూన్ 21 శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఉదయము 6 గంటలకు స్థానిక డిండి రోడ్డులో గల జడ్పీహెచ్ఎస్ బాలుర హైస్కూల్లో యోగా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. స్థానికంగా టిటిడి కళ్యాణమండపంలో ప్రతిరోజు ఉచితంగా యోగా నేర్పించే గురువులకు అర్జున్ రెడ్డి గురూజీ పున్న మల్లేష్ గురూజీ లకు లయన్ సహస్ర సభ్యులు వారిని శాలువాలతో సత్కరించుకోవడం జరిగినది సత్య సాయి ధ్యానమండలి పేరుతో వారు గత 15 సంవత్సరాలుగా దేవరకొండలో ఉచితంగా యోగాసనాలు ప్రాణాయామం ధ్యానం నేర్పిస్తున్నారు వారిని శనివారం రోజు యోగా దినోత్సవం సందర్భంగా వారిని సత్కరించుకోవడం చాలా ఆనందంగా ఉందని సహస్ర అధ్యక్షురాలు సిరందాసు శివపార్వతి పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో 200 మంది యోగా సాధకులు సహస్ర అధ్యక్షరాలు శివ పార్వతి చార్టెడ్ ప్రెసిడెంట్ పున్న శైలజ, డిసి చెరుపల్లి జయలక్ష్మి, డిసి గాజుల ఉషారాణి, ఎం జె ఎఫ్ గాజుల రాజేష్ సిరందాసు భాగ్యలక్ష్మి సుదర్శన్ రామకృష్ణ చారి బ్రహ్మచారి ఏవకృష్ణయ్య తదితరుల పెద్దలు పాల్గొనడం జరిగింది.

# పర్యావరణం కాపాడడం ప్రతి ఒక్కరి విధి

■ నందగిరి వెంకటేష్

**చౌటుప్పల్, (క్రైమ్ మిర్రర్):** పర్యావరణన్ని కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరి విధి అని బీజేపీ రెడ్డిబావి బూత్ అధ్యక్షులు నందగిరి వెంకటేష్ అన్నారు. ఆదివారం చౌటుప్పల్ మండల పరిధిలోని రెడ్డిబావి గ్రామంలో పర్యావరణ సంరక్షణలో భాగంగా మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాతూ.. పర్యావరణాన్ని ప్రతి ఒక్కరు కాపాడాలని, ప్రాణవాయువు ఇచ్చే చెట్లను పెంపొందించాలని, ఉద్దేశంతో గ్రామంలో యువత సమక్షంలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు.







## శాస్త్రీపురంలోని ప్లాస్టిక్ చైర్ పరిశ్రమంలో అగ్నిప్రమాదం



**గండిపేట్(క్రైం మిర్రర్):** మైలార్ దేవ్ పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలోని శాస్త్రీపురం కాలనీలోని ప్లాస్టిక్ చైర్ పరిశ్రమంలో ఆదివారం ఉదయం అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. మంటలను గమనించిన స్థానికులు అగ్నిపమాక పోలీసులకు సమాచారం అందించారు. రంగంలోని దిగిన రెండు అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకోని మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. ప్లాస్టిక్ చైర్స్ మంట్లో పూర్తిగా కలిబూడిదైయ్యాయి. భారీగా ఆస్తినష్టం జరిగినట్లు తెలుస్తుంది. అగ్నిప్రమాదం జరిగినప్పుడు పరిశ్రమలో ఎవరు లేకపోవడంతో ప్రాణ నష్టం తప్పింది.

## ప్రాణాలు తీసిన ఈత సరదా..

■ నీటిలో ముగిని ఇంటర్ విద్యార్థి మృతి

**గండిపేట్(క్రైం మిర్రర్):** ఈత కొట్టేందుకు వచ్చి నీటిలో ముగిని ఓ విద్యార్థి మృతి చెందిన సంఘటన రాజేంద్రనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రాజేంద్రనగర్ మానసాహిల్స్ ప్రాంతంలోని చెరువులో ఈత కోట్టేందుకు 11 మంది స్నేహితులు ఇక్కడకు వచ్చారు. బంజారాహిల్స్ ప్రాంతానికి చెందిన ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థి ఇమ్రాన్ చెరువులో మునిగిపోయాడు. దీనిని గమనించిన తోటి స్నేహితులు ప్రయత్నించిన కనిపించలేదు. స్థానికులతో గాలించినప్పటికి ఇమ్రాన్ కనిపించలేదు. దీంతో రాజేంంద్రనగర్ పోలీసులకు సమాచారం అందించడంతో వారు సంఘటన స్థలానికి చేరుకోని మృతదేహాన్ని బయటకు తీశారు. పంచనామా నిర్వహించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చరీకి తరలించారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



# ముప్పై ఏళ్ల కాలంలో దండోరా జెండా సమస్త పీడిత అణగారిన వర్గాలకు అండ

■ ఎమ్మార్పీఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి

■ బోయ లింగస్వామి మాదిగ





**చౌటుప్పల్, (క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం ఎస్ లింగోటం గ్రామంలో ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం మండల అధ్యక్షులు బొడ్డు శ్రవణ్ కుమార్ మాదిగ నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి మాదిగ హాజరై మాట్లాడుతూ డెబ్బై ఎనిమిది యేండ్ల స్వతంత్ర భారతదేశంలో ముప్పై ఏళ్లుగా సజీవంగా నిలబడి లక్ష్యాన్ని ముద్దాడిన ఏకైక సామాజిక ఉద్యమం ఎమ్మార్పీఎస్ మాత్రమే అని,ఈ ముప్పై ఏళ్ల కాలంలో దండోరా జెండా సమస్త పీడిత అణగారిన వర్గాలకు అండగా నిలిచిందని అన్నారు. ఎమ్మార్పీఎస్ ఉద్యమం ఆవిర్భవించిన తరువాత , మంద కృష్ణ తన పేరు పక్కన మాదిగ అని చేర్చుకున్న తరువాత మాదిగ సమాజానికి ఎనలేని దైర్యం కలిగింది. ఆ దైర్యంతోనే మాదిగలంతా తమ పేరు పక్కన కులం పేరు చేర్చుకొని ఆత్మ గౌరవాన్ని చాటుకున్నారని అన్నారు.రాజ్యాంగంలో పొందుపరిచిన ఎస్సీ రిజర్వేషన్లు జనాభా ప్రాతిపదికన అందక పోవడం వల్లనే మాదిగలు అన్ని రంగాల్లో వెనుకబడిపోయారు.కనుక జనాభా ప్రాతిపదికన ఎస్సీ రిజర్వేషన్లు వర్గీకరించాలని మంద కృష్ణ మాదిగ నేతృత్వంలో ముప్పై ఏళ్ళు రాజీలేని పోరాటం సాగిందని అన్నారు. ఆ పోరాట ఫలితంగానే నేడు తెలంగాణ రాష్ట్రంలో వర్గీకరణ చట్టం అమలులోకి వచ్చిందని,దాని ద్వారా మాదిగలకు తొమ్మిది శాతం రిజర్వేషన్లు దక్కాయి. ఎన్నో త్యాగాల ద్వారా సాధించుకున్న రిజర్వేషన్ ఫలాలు మాదిగ విద్యార్థులు నిరుద్యోగులు అందిపుచ్చుకొని అన్ని రంగాల్లో అభివృద్ధిలోకి రావాలని పిలుపునిచ్చారు.అలాగే ఎస్సీ వర్గీకరణతో పాటు ఆరోగ్యశ్రీ, వికలాంగులు , వృద్దులు, వితంతువుల, ఒంటరి మహిళల పెన్షన్లు, తెలంగాణ అమరుల కుటుంబాలకు ఉద్యోగాలు , మహిళల భద్రత కోసం ఫాస్ట్ ట్రాక్ కోర్టులు మొదలగునవి ఎమ్మార్పీఎస్ సాధించి అన్ని వర్గాలకు అండగా నిలిచిందని అన్నారు . కనుక దండోరా జెండా సమస్త అణగారిన వర్గాలకు అండగా ఉంటుందని అన్నారు. ఈ నేపథ్యంలో జూలై 7 న ఎమ్మార్పీఎస్ 31 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా చేసుకోవాలని అన్నారు.ప్రతి గ్రామంలో దండోరా జెండా ఆవిష్కరణలు చేయాలని అన్నారు. ప్రతి గ్రామంలో సభలు జరిపి ఉద్యమానికి తోడుగా ఉన్న అన్ని కులాల పెద్దలను సత్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నూతన గ్రామ శాఖ కమిటీ ఎన్నుకోవడం జరిగింది. ఎస్ లింగోటం ఎమ్మార్పీఎస్ నూతన గ్రామ శాఖ అధ్యక్షునిగా చేగూరి శివకుమార్, ఉపాధ్యక్షుడిగా తూర్పింటి నవీన్ కూమార్, ప్రధాన కార్యదర్శిగా తూర్పిటి గణేష్, కార్యదర్శిగా పులిగిల్ల అనిల్, కోశాధికారిగా పిట్టల ఈశ్వర్,లను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి ఎర్ర గౌతమ్ మాదిగ, నాయకులు తూర్పింటి యాదయ్య, తూర్పింటి రాములు, తూర్పింటి బిక్షపతి, చేగూరి మల్లేష్, చేగురి శ్రీను, పిట్టల భిక్షమయ్య, పులిగిల్ల లింగస్వామి, పులిగిల్ల బిక్షపతి, బొగ్గుల ఇస్తారు, తూర్పింటి కిష్టయ్య , చేగురి నరసింహ, బండల నరసింహ, తూర్పుంటి విజయ్, తదితరులు పాల్గొన్నారు

## మూడవ సారి తెలంగాణ రాష్ట్ర స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్(సీఐటీయూ) ఉపాధ్యక్షులుగా ఎన్నికైన ఎస్.కృష్ణ



**గండిపేట్(క్రైం మిర్రర్):** ఈ నెల 21%-%22 తేదీల్లో ఖమ్మంలో జరిగిన తెలంగాణ రాష్ట్ర స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్(సీఐటీయూ) 4వ రాష్ట్ర మహాసభల్లో రాజేంద్రనగర్ ఆర్టీసీ డిపోకు చెందిన ఎస్.కృష్ణను రాష్ట్ర ఉపాధ్యక్షునిగా మూడవసారి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఎస్.కృష్ణ మాట్లాడుతూ ఆర్టీసీ కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తానని అన్నారు. పెండింగ్‌లో ఉన్న కార్మికుల సమస్యలను పరిష్కరం చేయాలని యూనియన్స్ మీద ఆంక్షలు తొలగించాలని కార్మికులపై పని భారాన్ని తగ్గించాలని ప్రభుత్వానికి, యాజమాన్యానికి విజ్ఞప్తి చేశారు. తనను మూడవసారి రాష్ట్ర ఉపాధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు రాష్ట్ర కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు.

## చోటా స్కూల్, వెలంగని స్కూల్లో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు..

**చౌటుప్పల, (క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల మున్సిపల్ కేంద్రంలోని హనుమాన్ నగర్ నందుగల వెలంగని స్కూల్, శివాజీ నగర్ లోని చోటా స్కూల్ ఆధ్వర్యంలో శనివారం 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ సందర్భంగా విద్యార్థులు యోగాసనాలు,ధ్యానం, యోగ ముద్రలు వేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు క్రాంతి కుమార్ మాట్లాడుతూ.. రోజు ఒక గంట యోగ సాధన తో రోగ నిరోధ శక్తి పెంచుకొని అనారోగ్య సమస్యలు రాకుండా చూసుకోవచ్చని, యోగాసనాలు ముద్రలు ధ్యానం ద్వారా జీవనశైలి జబ్బులకు దూరంగా ఉంటూ శారీరకలసట మానసికలజడి ఒత్తిడిని అధిగమించి ఆనందంగా జీవించొచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం,విద్యార్థులు పాల్గొన్నారు.





# “చెత్త తరలింపులో చిత్తశుద్ధి ఏది” కథనానికి స్పందన...!

- ప్రత్యేక చొరవతో మంచినీటి బావి వద్ద చెత్తను తొలగించిన ప్రత్యేక అధికారి ఎంఆర్ఓ బుచ్చయ్య...!
- సమస్య పరిష్కరించిన తహసీల్దార్ కి ధన్యవాదాలు తెలిపిన గ్రామస్తులు...!

**క్రైమ్ మిర్రర్ / వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** క్రైమ్ మిర్రర్ తెలుగు దినపత్రికలో ఆదివారం ప్రచురమైనటువంటి “చెత్త తరలింపులో చిత్తశుద్ధి ఏది” అనే శీర్షికకు అధికారులు స్పందించారు వికారాబాద్ జిల్లా నవాబుపేట మండలం నారేగూడ ప్రత్యేక అధికారి మండల తహసిల్దార్ బుచ్చయ్య.ప్రత్యేక చొరవ తీసుకొని పంచాయతీ కార్యదర్శిని,సిబ్బందిని మంచినీటి బావి దగ్గర వేసిన చెత్తను జేసీబీతో తొలగించి డంపింగ్ యార్డ్ కు తరలించాలని ఆదేశించడంతో పంచాయతీ కార్యదర్శి శోభ, పంచాయతీ కార్మికులు చెత్తను డంపింగ్ యార్డ్ కు తరలించి, చెత్త వేసిన స్థలాని శుభ్రం చేయించారు.గ్రామానికి సంబంధించి పరిష్కరించ దగిన సమస్య ఏదైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని పంచాయతీ కార్యదర్శికి తెలియజేశారు.గ్రామంలో సమస్య ఉందని తెలుసుకున్న ప్రత్యేక అధికారి,తహసీల్దార్ బుచ్చయ్య వెంటనే స్పందించి మంచినీటి భావి వద్ద నుండి చెత్తను తొలగించినందుకు గ్రామస్తులు ధన్యవాదములు తెలిపారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**యాదాద్రి భువనగిరి, (క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వేములకొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2002-03 బ్యాచ్ చెందిన పూర్వ విద్యార్థుల 23 ఏళ్ల తర్వాత ఆదివారం కలుసుకున్నారు. వేములకొండలోని శ్రీ మత్స్యగిరి ఫంక్షన్ హాల్ లో ఏర్పాటుచేసిన పూర్వ విద్యార్థుల సమ్మేళనానికి హాజరయ్యారు. ఒకరికొకరు ఆత్మీయ ఆలింగణం అనంతరం యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. చిన్ననాటి జ్ఞాపకాలను నెమరేసుకున్నారు. అనంతరం నాటి గురువులు దానయ్య, వెంకట్ రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, రాధాకృష్ణ, రమాదేవి, నరసింహ, నాగయ్య, శ్రీనివాస్, రవికుమార్,కనక సేన, హరికృష్ణ, వెంకన్న,మహేందర్ లను సత్కరించారు.జ్ఞాపికలు అందజేశారు. సహపంక్తి భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.



# దేశభక్తి కాంగ్రెస్ డియన్ఏ లోనే లేదు

- పహాల్గామ్ ఘటనలో సోనియా ఎందుకు మౌనంగా ఉంది?
- బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్

**క్రైమ్ మిర్రర్ పెగడపెల్లి:** ఇరాన్, ఇజ్రాయిల్ కు జరుగుతున్న యుద్ధం విషయంలో భారత్ ఎందుకు మౌనంగా ఉందని దౌత్యపరమైన విషయంలో భారత్ విఫలం అయిందని సోనియా గాంధీ చేసిన ఆరోపణలు అర్ధరహితం అని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్ విమర్శించారు. జమ్ము కాశ్మీర్ లోని పహాల్గామ్ లో పాకిస్తాన్ ప్రేరేపిత తీవ్రవాదులు మీరు ముస్లింలా హిందువులా అని ప్యాంటు విప్పి నిర్ధారించుకున్న తర్వాత విచక్షణ రహితంగా కాల్పులు జరిపి 26 మంది హిందువులను పొట్టన పెట్టుకుంటే నోరు మెదపని సోనియా ఇరాన్ ఇజ్రాయిల్ మధ్య జరుగుతున్న యుద్ధం గురించి ఇరాన్ పక్షాన మాట్లాడడం విడ్డురంగా ఉందని దేశభక్తి అనే అంశం కాంగ్రెస్ డిఎన్ఏ లోనే లేదని దుయ్యబట్టారు. 1948లో నెహ్రు పాక్ ఆక్రమిత కాశ్మీర్ ను పాకిస్తాన్ అప్పజెప్పారని 1962లో అక్సాయిచిన్ ప్రాంతాన్ని చైనాకు అప్పజెప్పితే ఇందిరా ప్రధానమంత్రి అయ్యాక 13వేల చదరపు కిలోమీటర్ల భూభాగాన్ని పాకిస్తాన్ కు అప్పజెప్పి కాంగ్రెస్ పార్టీకి నెహ్రు కుటుంబానికి భారతదేశం పట్ల ఉన్న విద్వేషాన్ని చాటుకున్నారని అన్నారు. ఇటీవలే జరిగిన ఆపరేషన్ సింధూర్ లో పాకిస్థాన్ ను ప్రపంచంలో ఏకాకిని చేయడానికి భారత ప్రభుత్వం కృషిచేస్తే భారత ప్రభుత్వం యొక్క త్రివిధ దళాల ఆత్మ విశ్వాసాన్ని దెబ్బతీయడానికి కాంగ్రెస్ పార్టీ విశ్వ ప్రయత్నం చేసిన ఫలించలేదని యుద్ధంలో భారత్ కు జరిగిన మాన, ప్రాణ,ఆర్థిక నష్టాన్ని తెలియజేయకుండా బిజెపి ప్రభుత్వం దాచిపెట్టిందని ట్రంపుకు భయపడి మోడీ కాల్పుల విరమణ చేశారని చౌకబారు విమర్శలు చేసి ఆబాసు పాలయ్యరని దీనికి ఉదాహరణ పాకిస్తాన్



ఉప ప్రధాని, అమెరికా అధ్యక్షులు ట్రంప్ ఇటీవల చేసిన వ్యాఖ్యలే నిదర్శనం అని అన్నారు.ఇరాన్, ఇజ్రాయిల్ మధ్యలో జరుగుతున్న యుద్ధంలో భారత్ జోక్యం చేసుకోవాలని ఆరెండు దేశాలు కోరకున్న భారత్ ఇరాన్ తరపున జోక్యం చేసుకోవాలని సోనియా మాట్లాడడం సిగ్గుచేటన్నారు. పాకిస్తాన్ ను ప్రేమించే నాయకులు రోహింగ్యాలకు భారత్ లో ఆశ్రయం కల్పించాలని భారత ప్రభుత్వాన్ని డిమాండ్ చేసే నాయకులు కాంగ్రెస్ పార్టీలో ఉండడం సిగ్గుచేటన్నారు. అక్రమంగా పాకిస్థాన్ నుండి నక్సలైట్లకు రవాణా చేయబడిన ఆయుధాల గురించి కాంగ్రెస్ హయాంలో పురులియా ప్రాంతంలో అక్రమంగా జారివిడిచిన ఆయుధాల గురించి మాట్లాడకుండ కగార్ ఆపరేషన్ నిలిపివేయాలని కోరడం దేశద్రోహపు శక్తులను ప్రోత్సహించడమేనని అన్నారు. దేశంలో తీవ్రవాదం,నక్సలిజం పెరిగిపోవడానికి గతంలో కాంగ్రెస్ పార్టీ ఉదాసీనత పరిపాలననే కారణం అని అన్నారు. 2047 కల్ల వికసిత భారత్ కావాలంటే టెర్రరిజాన్ని, నక్సలిజాన్ని ఉక్కుపాదంతో అణచివేయాలని అన్నారు.దౌత్యపరంగా ప్రపంచ దేశాలతో సత్సంబంధాలు కలిగి ఉండడం వల్లే భారత్ అన్ని రంగాల్లో రాణిస్తున్న విషయం తేలుసుకోవాలని అన్నారు.

# డా.అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్ల సునీత లక్ష్మా రెడ్డి ఎమ్మెల్యే అయింది

- బాబసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని పార్కులో వదిలేసిన పాలకులు
- అంబేద్కర్ విగ్రహం ని అవమానిచడం సిగ్గుచేటు
- సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్, డా.బిఆర్. అంబేద్కర్ ల విగ్రహాలకు నివాళులు
- నర్సాపూర్ చౌరస్తాలో బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చెయ్యాలి
- బీఎస్పీ సెంట్రల్ స్టేట్ కో ఆర్డినేటర్ అడ్వకేట్ నిషాని రామచంద్రం




**హత్నూర, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి జూన్ 22:** బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్ల సునీత లక్ష్మా రెడ్డి ఎమ్మెల్యే అయి, మంత్రి అయి నర్సాపూర్ లో బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహన్ని విస్మరించడం, నిర్లక్ష్యం చేయడం సిగ్గుచేటని బీఎస్పీ సెంట్రల్ స్టేట్ కో ఆర్డినేటర్ అడ్వకేట్ నిషాని రామచంద్రం ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం నర్సాపూర్ అసెంబ్లీ కేంద్రం లో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశం కి అయన ముఖ్య అతిథి గా హాజరై ప్రసంగించారు. ముందుగా బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎనగందుల వెంకన్న తో కలిసి పూల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అక్కడి నుండి బైక్ ర్యాలీ లో పాల్గొని పార్కు లో నిర్లక్ష్యం గా వదిలి వేసిన బాబసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్దకు వచ్చి అయన విగ్రహానికి జిల్లా అధ్యక్షులు స్వామి దాస్ అసెంబ్లీ అధ్యక్షులు తాళ్ల జనార్దన్ గౌడ్ లు పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం అడ్వకేట్ నిషాని రామచంద్రం మాట్లాడుతూ తెలంగాణా ముఖ్యమంత్రి కి జిల్లా ఇంచార్జ్ మంత్రి కి స్థానిక ఎమ్మెల్యే కి ఏమాత్రం చిత్త శుద్ధి ఉన్నా వెంటనే బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు నర్సాపూర్ చౌరస్తా లో విశాలమైన స్థలం కేటాయించి విగ్రహం ఆవిష్కరణ చేయాలని డిమాండ్ చేశారు. లేని యెడల బహుజన్ సమాజ్ పార్టీ పెద్ద ఎత్తున ఆందోళన చేస్తుందన్నారు. మనుధర్మ శాస్త్రం మహిళ లకు బానిసత్వం ని అంట గడితే భారత రాజ్యాంగం హక్కులు కల్పించి శాశ్వత బానిసత్వం నుండి విముక్తులను చేయడం వలన ఈ రోజు సునీత లక్ష్మా రెడ్డి ఎమ్మెల్యే గా, మంత్రి గా పని చేసే అవకాశం లభించిందన్నారు. కానీ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం పట్ల ఆమెకు నిర్లక్ష్యం తగదని అన్నారు. రాష్ట్రంలో ఉన్నా కాంగ్రెస్ ప్రభుత్వం దృతరాష్ట్ర పాలన కొనసాగిస్తుందని విమర్శించారు. దేశం లో కాంగ్రెస్, బీజేపీ పార్టీలు 43 ఏండ్లు బీసీ లకు రిజర్వేషన్ లు అమలు కాకుండా అడ్డు పడ్డాయన్నారు. కాన్షిరామ్ పోరాటం వలన బీఎస్పీ వల్లనే బీసీ రిజర్వేషన్ లు అమలు లోకి వచ్చాయన్నారు. బీజేపీ భారత రాజ్యాంగం ను రద్దు చేయాలని కుట్ర చేస్తుందని అన్నారు. బీఎస్పీ వల్లనే రాజ్యాంగం కాపాడబడుతుందని అన్నారు. బీఎస్పీ జాతీయ అధ్యక్షురాలు మాయావతి గారు దేశ ప్రధాని అయితే నే మన బతుకులు బాగుపడుతాయి అని అన్నారు. బీసీలకు బీఎస్పీ తో నే రాజ్యాధికారం సాధ్యమని అన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశం లో పాల్గొని సర్దార్ సర్వాయి పాపన్న 18 వ శాతబ్దం లోనే కులీ కుతుబ్ షాహీ, మొఘల్ చక్రవర్థులను ఓడించి వరంగల్లు నుండి గోల్కొండ కిల్ల వరకు తన సామ్రాజ్యం ని స్థాపించి బహుజన రాజ్యం ని స్థాపించారు అని ఆయనను స్ఫూర్తి గా తీసుకొని తెలంగాణ లో బహుజన రాజ్యం ను సాధించాలని అన్నారు. మెదక్ జిల్లా లో బీఎస్పీ ని బూత్ కమిటీ వరకు నిర్మించాలని కార్యకర్తలకు సూచించారు. అనంతరం అసెంబ్లీ అధ్యక్షులు జనార్ధన్ గౌడ్ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి అందరూ ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సమావేశం లో రాష్ట్ర కమిటీ సభ్యులు కుతాడి నర్సింలు, జిల్లా అధ్యక్షులు నాగులూరి స్వామి దాస్, ఉపాధ్యక్షులు సారా రవి గౌడ్, ప్రధాన కార్యదర్శి చాకలి మహేష్, అసెంబ్లీ ఉపాధ్యక్షులు రవి, మెదక్ అసెంబ్లీ అధ్యక్షులు సాయి గౌడ్, ఉపాధ్యక్షులు అలీ భాయ్, బాలయ్య, యాదగిరి, పవన్ కుమార్ శ్రీధర్, గజ్జల రేణుక, లింగం, దుర్గేష్ తదితరులు పాల్గొన్నారు.

# భారత ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు

- ప్రతి గ్రామంలో వంద మొక్కలు నాటాలి...!
- బిజెపి మండల అధ్యక్షులు చిట్టెం లక్ష్మీకాంతరెడ్డి..




**క్రైమ్ మిర్రర్ కొందుర్గు:-** భారత ప్రధాని నరేంద్ర మోదీ గారి పిలుపు మేరకు పర్యావరణ పరిరక్షణ, అమ్మకు వందనం కార్యక్రమం లో భాగంగా ప్రతి గ్రామంలో మొక్కలు నాటే కార్యక్రమం ఏర్పాటు చేసారు, ఇందులో భాగంగా కొందుర్గు మండల కేంద్రంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసిన మండల అధ్యక్షులు చిట్టెం లక్ష్మీకాంతరెడ్డి మాట్లాడుతూ, రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షుడు పంతంగి రాజభూపాల్ గౌడ్ ఆదేశాల మేరకు రేపు భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకులు శామ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్ సందర్భంగా ప్రతి బూత్ లో 100 మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందని, ఇందులో భాగంగా కొందుర్గు మండలంలోని అన్ని బూత్ లలో చెట్లు నాటడం కొరకు ఈరోజు గుంతలు తీయడం జరిగిందని, భారత దేశ ఐక్యత మరియు సమగ్రత కోసం తన ప్రాణాలను అర్పించిన నిజమైన దేశభక్తుడు, ఒకే దేశంలో రెండు రాజ్యాంగాలు, రెండు జెండాలు, ఇద్దరు ప్రధానులు ఉండరాదని, ఆర్టికల్ 370 వెంటనే రద్దు చేయాలనే ఉద్యమ క్రమంలో 1953 జూన్ 23వ తేదీన బలిదానం కావడం జరిగిందని తెలిపారు. గొప్ప జాతీయవాద నాయకుడు, భారతీయ జన్ సంఘ్ వ్యవస్థాపకులు డా. శ్యామ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా ప్రతి బూతులో ఆ మహనీయుడి చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించాలా అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతి పోలింగ్ బూత్ లో కార్యకర్తలు అందరూ మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొనాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో మండల పర్యావరణ ఇన్చార్జి గుండేటి శివారెడ్డి, గుమ్మల్ల బాల్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సిందూర్ మెరుపు దాడులతో పాకిస్తాన్ ను తోకముడిచేలా చేసిన ఘనత మన సైనిక దళాలదే

- భారత సైనికులు ఆపరేషన్ సిందూర్ పేరుతో పాకిస్తాన్ పై చేసిన దాడులపై ప్రజలందరూ గర్వించారు
- టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం



**కూకట్ పల్లి, జూన్ 22 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్ ఫిరోజ్ గూడలో భారత వాయుసేనలో ఆపరేషన్ సిందూర్ లో పాల్గొని తిరిగి తన స్వగృహానికి చేరుకున్న సార్జెంట్ రాపోలు సుఖదేవ్ శరణ్ సైనికుడుగా క్రియాశీలక పాత్ర పోషించినందుకు అభినందిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం హాజరై సార్జెంట్ రాపోలు సుఖదేవ్ శరణ్, వారి కుటుంబ సభ్యులను అభినదించి, సన్మానించారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ రాపోలు శ్రీనివాస్ భాగ్య దంపతుల ప్రథమ పుత్రుడు సార్జెంట్ రాపోలు సుఖదేవ్ శరణ్ సైన్యంలో పని చేస్తూ భారత వాయుసేనలో ఆపరేషన్ సిందూర్ లో భాగంగా సార్జెంట్ రాపోలు సుఖదేవ్ శరణ్ ప్రత్యక్షంగా యుద్ధంలో పాల్గొని 140 కోట్ల భారతీయుల కోసం చేసిన పోరాటంలో తన ధైర్య సాహసాలను మరవలేమని అన్నారు. ఉగ్రవాదులను ప్రేరిపిస్తున్న పాకిస్తాన్ కు బుద్ది చెప్పేందుకు భారత సైనికులు ఆపరేషన్ సిందూర్ పేరుతో ఆ దేశం పై చేసిన దాడులపై దేశ ప్రజలందరూ గర్వించారు అని అన్నారు. భారత సైనికులు తమ ప్రాణాలు పణంగా పెట్టి పోరాడారని, సిందూర్ సైన్యానికి సెల్యూట్ అన్నారు. ప్రతిపక్ష కాంగ్రెస్ రాజకీయాలకు అతీతంగా కేంద్ర ప్రభుత్వానికి మద్దతుగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ పుష్పా రెడ్డి, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, పులి శ్రీకాంత్ పటేల్, పులి శివ కుమార్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్, సదా గౌడ్, రవి గౌడ్, మధుమోహన్, హేమంత్, మధుమోహన్, జిల్లా శివ, సోషల్ మీడియా కోఆర్డినేటర్ శేఖర్ గజానంద్, సోను, సత్తి గౌడ్, ప్రశాంత్, శ్రీనివాస్, ఆర్ఎం సురేష్, మనోజ్, రవి ముదిరాజ్, అనిల్, సత్య పాల్, తుకారం, రవి పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానిక కాలనీ పెద్దలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆఫ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం




**నూతనకల్ ( క్రైమ్ మిర్రర్):** మండల పరిధిలోని తాళ్లసింగారంలో లయన్స్ క్లబ్ నూతనకల్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం ఆదివారం నిర్వహించారు. కంటి సమస్యలతో బాధపడుతున్న 86 మందికి పరీక్షలు నిర్వహించి 30 మందికి ఆపరేషన్ అవసరం ఉందని నిర్ధారించి సూర్యాపేట లయన్స్ కంటి ఆసుపత్రికి తరలించి ఆపరేషన్లు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లయన్ కంటి ఆసుపత్రి టెక్నీషియన్ బంగారు స్వాతి ప్రోగ్రాం క్యాంప్ ఆఫీసర్ బాణాల వీరేంద్ర చారి,క్లబ్ అధ్యక్షులు ఏలేటి నారాయణరెడ్డి కార్యదర్శి బందు కృష్ణయ్య కోశాధికారి నాగం సుధీర్ రెడ్డి బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ షాబాద్ వెంకటరెడ్డి, షేక్ నాగుల్ మీరా,ఉపాధ్యక్షులు తండు సత్యనారాయణ గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయానికి నూతన కమిటీ

**బాలాపూర్ (క్రైమ్ నగర్):** మీర్పేట్ కార్పొరేషన్ జిల్లెలగూడలోని శ్రీశ్రీశ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయానికి న్యూ గాయత్రి నగర్ పెజ్ టు వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఒంటేరు నరసింహారెడ్డి, ప్రధాన కార్యదర్శి అనంతరెడ్డి ఆధ్వర్యంలో ఆలయానికి కొత్త కమిటీని ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షునిగా భాస్కర్, ఉపాధ్యక్షుడిగా విక్రమ్, ప్రధాన కార్యదర్శిగా భరత్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా రామకృష్ణ, ట్రెజరర్ గా రంగనాయకులు, రజని, సభ్యులుగా సునంద, భాస్కర్, శ్రవణ్ యశ్వంత్, తేజలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.



**(బాలాపూర్ క్రైమ్ మిర్రర్):** మహేశ్వరం నియోజకవర్గం సరూర్ నగర్ డివిజన్లో వార్షిక బొడ్రాయి ఉత్సవంలో పాల్గోని ప్రత్యేక పూజలు నిర్వహించిన కంటెస్టెడ్ ఎమ్మెల్యే టిపిసిసి కార్యదర్శి యేలిమేటి అమరేంధర్ రెడ్డి. ఈ పూజా కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షుడు మహేంధర్ యాదవ్, సరూర్ నగర్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు శంకర్ యాదవ్, టిపిసిసి కార్యదర్శి బాబురావు, జల్లపల్లి పార్టీ అధ్యక్షుడు అహ్మద్ బాం, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఫిర్యాదులు చేసిన ఆగని అనధికార నిర్మాణం

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ గుర్రంగూడా లో ఎటువంటి అనుమతులు లేకుండా సెట్ బ్యాక్ లేకుండా నిర్మాణం చేపడుతున్న అనధికార నిర్మాణంపై బడంగ్పేట్ కమిషనర్, సిడిఎంఏ అధికారులకు, జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేసిన కూడా ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో నిర్మాణదారుడు యదేచ్ఛగా అనధికారికంగా సెట్ బ్యాక్ నిబంధన పాటించకుండా నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని అయినా కూడా అటువైపు సంబంధిత అధికారులు చూడకపోవడం ఏమిటని ఇప్పటికైనా అధికారులు ఇటువంటి నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలంటూ గుర్రంగూడా లోని టీచర్స్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ డిమాండ్ చేయడం జరిగింది.





## కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తాం : చల్ల నరసింహారెడ్డి

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** తెలంగాణ రాష్ట్ర టియుఎఫ్ఐడిసి చైర్మన్ చల్లా నరసింహారెడ్డికి గతంలో బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పలు కాలనీల అధ్యక్షులు తమ కాలనీలో నెలకొన్న సమస్యలపై వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అందులో భాగంగా ఆదివారం నాడు ఆయా కాలనీలో అధ్యక్షులతో కలిసి ఇంజనీరింగ్ విభాగం అధికారులతో కాలనీలో పర్యటించడం జరిగింది. ఈ సందర్భంగా చల్ల నరసింహారెడ్డి మాట్లాడుతూ త్వరలోనే కాలనీల సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు చేపడతామని కాలనీవాసులకు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో బడంగ్పేట్ కార్పొరేషన్ అధ్యక్షులు గోవర్ధన్ రెడ్డి, జిల్లా వైస్ ప్రెసిడెంట్ వెంకటేష్ గౌడ్, ఆదిత్య నగర్ కాలనీ అధ్యక్షులు ప్రవీణ్ చారి, బృందావనం వెల్ఫేర్ ప్రెసిడెంట్ లింగారెడ్డి, పద్మావతి కాలనీ ప్రెసిడెంట్ గణేష్, శ్రీ హిల్స్ కాలనీ ప్రెసిడెంట్ వెంకటేష్ గౌడ్, తిరుమల నగర్ కాలనీ ప్రెసిడెంట్ రవీందర్ రెడ్డి, ఫైమ్ ఫర్చూన్ ప్రెసిడెంట్ జైపాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ గంజాయి రహిత సమాజం కోసం కృషి సీఐ నరసింహారావు.

**నూతనకల్ ( క్రైమ్ మిర్రర్):** మాదకద్రవ్య రహితంగా తీర్చిదిద్దేందుకు ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని తుంగతుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ నరసింహారావు అన్నారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక అవగాహన కార్యక్రమాలలో భాగంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం మండల కేంద్రంలో ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగ ఆయన మాట్లాడుతూ సరదా కోసం మొదలైన అలవాటు మత్తులోకి నెడుతోందని,గతంలో సిగరెట్, మద్యంతో సరిపెట్టుకునే యువత నేడు నిషా కోసం గంజాయి, మాదకద్రవ్యాల బారినపడి మత్తుకు బానిసలవుతున్నారని అన్నారు. సమాజంలోని మాదకద్రవ్యాల ముప్పును అంతం చేసే లక్ష్యంతో పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మాదక ద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణా నిర్మూలన కోసం నషాముక్త్ భారత్ అభియాన్ ద్వారా ప్రత్యేక చర్యలు తీసుకుంటుందన్నారు.. గంజాయి, డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాలకు నేటి యువత బానిసలై తమ ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై వాస ప్రవీణ్ కుమార్ ప్రజలు పౌరులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.




# అభివృద్ధిని ఓర్వలేక విమర్శలు చేయడం సరికాదు

- గుమ్మనూరు పై విమర్శలు తగదు...
- వైసీపీ ప్రభుత్వానికి డైరెక్షన్ రాజకీయాలు మాత్రమే తెలుసు..
- గత ఐదు ఏళ్లు మీ అవినీతిని చూసి గద్దదించారు
- రాప్పా రాప్పా అంటు ఇంకా ఎంతమంది బలి తీసుకుంటారు.
- అనంతపురం బీసీ సెల్ పార్లమెంట్ అధ్యక్షులు ఆవుల కృష్ణయ్య

**అనంతపురం, క్రైమ్ మిర్రర్:** ఏడాది పాలనలో అభివృద్ధి చేసిన కూటమి ప్రభుత్వాన్ని గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం పై విమర్శలు చేసిన అనంతపురం వైసిపి అధ్యక్షుడు అనంత వెంకట్రాం రెడ్డి పై అనంతపురం టీడీపీ బీసీ సెల్ అధ్యక్షుడు ఆవుల కృష్ణయ్య మండిపడ్డారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..... గత వైసిపి ఎమ్మెల్యే వెంకట్రాంరెడ్డి అవినీతిని చూడలేక కర్నూలు నుంచి వచ్చిన గుమ్మనూరు జయరామును అత్యధిక మెజారిటీతో గుంతకల్ నియోజకవర్గంలో ప్రజలు గెలిపించారన్నారు. మీడియా ముందు రాప్పా రాప్పా అంటూ వ్యాఖ్యలు చేసిన జగన్మోహన్ రెడ్డి పై సుంటో కేసు నమోదు చేయాలని అన్నారు. గతంలో తన తాత తండ్రి ఎంతో మందిని బలి తీసుకున్నారని.. ఇప్పుడు అదే మార్గంలో జగన్ అధికారంలోకి వచ్చాక నరుకుతామంటే మేము చూస్తూ ఊరుకుంటామా అంటూ ఫైర్ అయ్యారు. మీ నాయకుడు చేసిన పనులు వల్ల గ్రామాల్లో వైసిపి కార్యకర్తలు నాయకులు



రెచ్చిపోతున్నారని దీని వల్ల ఘర్షణలో తలిస్తే ఎవరు బాధ్యత తీసుకుంటారు అన్నారు. ఇప్పటికే మీ అరాచకాల వల్ల మా టిడిపి కార్యకర్తలతో పాటు వైసిపి నాయకులు కూడా చాలా పోగొట్టుకున్నారన్నారు. నాయకుడంటే తను సంయమనంగా ఉంటూ.. క్యాడర్ను క్రమశిక్షణగా నడిపించేవాడని ఇలా రెచ్చగొట్టి పబ్బం గడుపుకునే వారు నాయకులు కాదన్నారు. అనంతపురం వైసిపి అధ్యక్షుడు అనంత వెంకట్రామిరెడ్డి కాంగ్రెస్ పార్టీలో మొదటి నుంచి కుట్రలు రాజకీయాలు చేస్తూ ఎంతమందికి అన్యాయం చేశారన్నారు. మీరు చేసిన పనులు వల్లే మీ పార్టీ నాయకులే గడిచిన ఎన్నికల దారుణంగా ఓడించారు అన్నారు.

## అనుమానస్పదంగా ప్రభుత్వ ఉద్యోగి మృతి

- తండ్రి మృతి పై అనుమానాలు ఉన్నాయంటూ కూతురు ఫిర్యాదు

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** మీర్పేట్ పోలీస్ స్టేషన్ పరిధి బడంగ్పేట్ కార్పొరేషన్ లోని సాయి ప్రభు హోమ్స్ కాలనీలో నివసించే బండి వెంకటేశ్వరరావు వయస్సు 59 వృత్తి ఆడిటర్ తన ఇంట్లోనే వాటర్ సంపులో పడి మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. 100 ద్వారా సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకోగా కుటుంబ సభ్యులు చుట్టుపక్కల వారి సాయంతో సంపులో పడిన వ్యక్తిని బయటికి తీసి వనస్థలిపురంలోని ఏరియా హాస్పిటల్ కు తరలించడం జరిగిందని అక్కడ పరీక్షించిన డాక్టర్లు అప్పటికే మృతి చెందాడని నిర్ధారించడంతో శవపరీక్ష నిమిత్తం మృతదేహాన్ని ఉస్మానియా హాస్పిటల్ తరలించడం జరిగింది. మృతుడి కుమార్తె అయిన ధరణి తన తండ్రి మరణం పై అనుమానాలు ఉన్నాయంటూ తన తండ్రికి తల్లికి అన్నకు మధ్య ఆర్థిక సమస్యలు నెలకొన్నాయని తెలుపుతూ ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపడుతున్నట్లు పోలీసులు తెలిపారు.



## సామ్ & బ్యూలాహ్ ల జ్ఞాపకార్థం అనాధాశ్రమంలో నిత్యవసర సరుకులు పంపిణీ



**క్రైమ్ మిర్రర్, నాంపల్లి :**సామ్ & బ్యూలాహ్ ల స్మారక క్రికెట్ టోర్నమెంట్ 25-05-2025 నుండి 30-05-2025 వరకు నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ లో నాంపల్లి మండలంలోని క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ క్రికెట్ టోర్నమెంటు లో గెలుపొందిన మొదటి రెండవ బహుమతులు గెలుపొందిన క్రీడాకారులు తేదీ 22 జూన్ 2025 ఆదివారం రోజున సామ్ %౭% బ్యూలాహ్ ల జ్ఞాపకార్థం మర్రిగూడ మండలంలోని ఆచార్య నాగార్జున అనాధ ఆశ్రమంలోని విద్యార్థులకు చిన్న జ్ఞాపికగా వివిధ రకాల నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నల్లవెల్లి సుందర్, గోపు ఏడు కొండల్, పొలగోని జగన్, వట్టి కోటి రాజు, చంద్రమౌళి, శ్రీరామ్, ఉపేందర్, కొండల్ పెద్దాపురం, కొండల్ లింగోటం, నరేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు

# యాదవులను నిర్లక్ష్యం చేస్తే గుణపాఠం తప్పదు



- గొర్రెల పెంపకం దారుల సమావేశంలో యాదవ సంఘం నాయకుల డిమాండ్

**ఖమ్మం(క్రైమ్ మిర్రర్ ప్రతినిధి):** ఖమ్మం జిల్లాలోనే కాకుండా తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ఏర్పాటుకు యాదవులు కీలక పాత్ర వహించారని ఏరు దాటాక తెప్ప తగిలేసినట్లు గా రాష్ట్ర ప్రభుత్వం యాదవులకు రాజకీయ ప్రాతినిధ్యం కలిగించకుండా మొండి చేయి చూపించిందని భవిష్యత్తులో జరిగే స్థానిక సంస్థల ఎన్నికలలోగాని జిల్లా రాష్ట్రస్థాయి నామినేట్ పదవులలోగాని యాదవులను నిర్లక్ష్యం చేస్తే తగిన గుణపాఠం తప్పదని అఖిల భారత యాదవ మహాసభ మరియు జిల్లా గొర్రెల పెంపకం దారుల సంఘం నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అఖిలభారత యాదవ మహాసభ మరియు జిల్లా గొర్రెల పెంపకం దారుల సంఘం ఆధ్వర్యంలో గొర్రెల సంఘాల అధ్యక్ష కార్యదర్శుల సమావేశం జిల్లా గొర్రెలు పెంపకం దారుల సంఘం నాయకులు మేకల నాగేశ్వరరావు అధ్యక్షతన ఆదివారం నాడు ఖమ్మం బైపాస్ రోడ్ లోని స్థానిక రామకృష్ణ ఫంక్షన్ హాల్ లో జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అఖిలభారత యాదవ మహాసభ జిల్లా గౌరవాధ్యక్షులు గొర్రెల పెంపకం దారుల సంఘం జిల్లా అధ్యక్షులు మేకల మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ ఎన్నో పోరాటాల ఫలితంగా 1992- 93 లో గొర్రెల సంఘాలను ఏర్పాటు చేసింది, యాదవులకు గొర్రెల మేకల పెంపకం దారుల ఫెడరేషన్ ఏర్పాటు చేసింది. ఫెడరేషన్ కు నిధులు సమకూర్చింది తద్వారా ఎన్సిడిసి స్కీమును తదితర స్కీములను ఏర్పాటు చేసింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని గతంలో యాదవులను గుర్తించి రాజకీయ ప్రాధాన్యత కల్పించింది కూడా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమేనని మళ్లీ ఇప్పుడు ఏర్పాటైన రేవంత్ రెడ్డి ప్రభుత్వం యాదవులను తప్పక గుర్తిస్తుందని యాదవులకు రాజకీయ ప్రాధాన్యత కల్పించాలని సభాముఖంగా కోరారు. జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ టిపిసిసి మెంబర్ పుచ్చకాయల వీరభద్రం జిల్లా కురుమ సంఘంఅధ్యక్షులు చిన్నం మల్లేష్ ప్రధాన కార్యదర్శి పగడాల మధు జిల్లా యాదవ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు దుబాకుల శ్రీనివాస్ బిజెపి జిల్లా నాయకులు అల్లిక అంజయ్య యాదవ్ మేకల నాగేశ్వరరావు లతో పాటు సమావేశమంతా దాదాపు 30 సంవత్సరాలు పైబడి జిల్లా గొర్రెల సంఘాలను యాదవులను అభివృద్ధి పరుస్తూ చైతన్యం కలిగించిన మల్లిబాబు యాదవ్ కు రాష్ట్రస్థాయి నామినేటెడ్ పదవి కల్పించాలని ఏకవాక్య తీర్మానంతో డిమాండ్ చేశారు. యాదవులే రాజకీయ నిర్ణేతలుగా ఉండాలని యాదవులు కురుమలు రాజకీయాలు వర్గాలు కతీతంగా ఏకంగా ఉద్యమించాల్సిన అవసరం ఉందని గతంలో డిసిసిబి చైర్మన్ లాంటి పదవులు వచ్చాయంటే మనందరి ఐక్యత వలన సాధ్యపడిందని ఇప్పుడు కూడా గొర్రెల సంఘాల హక్కుల కొరకు రాబోయే రోజులలో పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని వక్తలు పిలుపునిచ్చారు. యాదవ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని యాదవులకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాలని కార్పొరేషన్ పరిధిలోని యాదవులకు గొర్రెలకు బదులు పాడి గేదెలు మంజూరు చేయాలని ఎన్సీడీసీ ఎస్ ఆర్ డి పి స్కీమును పునరుద్ధరించాలని గొర్రెల మార్కెట్ యార్డ్ కొరకు కేటాయించిన స్థలమును అభివృద్ధి పరచాలని ప్రమాదవశాత్తు మరణించిన గొర్రెల కాపరికి పది లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియా ప్రకటించాలని పలు డిమాండ్లు చేశారు. ఈ సందర్భంగా గొర్రెల పెంపకం దారుల సంఘం జిల్లా కార్యదర్శిగా మేకల నాగేశ్వరరావు మండలాల అధ్యక్షులు గా నేలకొండపల్లి మల్లెబోయిన ఉపేందర్ రఘునాథపాలెం- మంద నాగేశ్వరరావు తిరుమలాయపాలెం- మేకల సైదులు ఖమ్మం రూరల్ -మెండె వెంకటేష్ గోపరాజు యాదవ్ వర్దబోయిన నరసింహారావు- ఏన్కూరు మద్దిబోయిన పంపాద్రి తల్లాడ ఎనుముల రాము - కల్లూరు పదిమల నరేష్- కొణిజర్ల జెట్టి రామారావు వేంసూరు కర్రి కుటుంబరావుపెనుబల్లి అదేవిధంగా తదితర మండలాలకు అధ్యక్ష నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పుచ్చకాయల వెంకటేశ్వర్లు చంద్రకాని గట్టయ్య తెల్లబోయిన రమణ గూదే భద్రయ్య మల్లె పోయిన శ్రీనివాస్ తుప్పాతి రవికుమార్ ఎనుముల రుక్మిణి కనక బండి విజయలక్ష్మి నూకల సైదులు మొరిమేకల కోటయ్య సత్తి వెంకన్న బట్ట కోటేశ్వరరావు జోనబోయిన పాపయ్య మారుతి ఎట్టయ్య బండారు రాములు మరియు తదితర గొర్రెల సంఘాల నాయకులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# రాష్ట్ర పరువు తీస్తున్న రేవంత్

అర్హులకు కాకుండా కాంగ్రెస్ కార్యకర్తలకు ఇస్తే చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు. అర్హులకు ఇప్పటికి కూడా రేషన్ కార్డు రాలేదని ఎద్దేవా చేశారు. కొత్త పింఛన్లు ఎంతమందికి మంజూరు చేశారో చెప్పాలని ప్రశ్నించారు. సర్పంచ్ ఎన్నికలు వస్తున్నాయని రైతు భరోసా వేస్తామని చెప్పడం సిగ్గుచేటన్నారు.

**కాంగ్రెస్‌పై ప్రజల్లో ఆగ్రహం**

రంగారెడ్డి జిల్లాలో రియల్ ఎస్టేట్ బాగా ఉన్నదని.. వ్యవసాయ భూములే లేవని సీఎం రేవంత్‌రెడ్డి రైతు భరోసా పెట్టుబడి సాయం పంపిణీని నిలిపేయడంపై ఆమె మండిపడ్డారు. గత బీఆర్‌ఎస్ హయాంలో రూ.159 కోట్లను ఒక మహేశ్వరం మండలానికే అందినట్లు ఆమె గుర్తు చేశారు. జిల్లాలోని పలు మండలాల్లో రైతు భరోసాను రద్దు చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై ప్రజలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని.. అందుకే ఆ పార్టీని వీడి బీఆర్‌ఎస్‌లో చేరుతున్నారన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌కు తగిన బుద్ధి చెప్పడం ఖాయమని ఆమె జోస్యం చెప్పారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు రాజూనాయక్, పాండుయాదవ్, వెంకటేశ్వరరెడ్డి, ప్రభాకర్ పాల్గొన్నారు.



## ఎమ్మార్పీఎస్ కుల్కచర్ల మండలం నూతన కమిటీ ఎన్నిక

**క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల:** వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలంలో ఎమ్మార్పీఎస్ నూతన కమిటీని ఎమ్ ఎస్ పి వికారాబాద్ జిల్లా అధ్యక్షులు ఆనంద్ ఆధ్వర్యంలో ఎన్నుకోవడం జరిగింది. ఎమ్మార్పీఎస్ కుల్కచర్ల మండలం అధ్యక్షులుగా కొమ్ము శ్రీనివాస్, అధికార ప్రతినిధిగా ఎన్ మొగులయ్య వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఎం వెంకటయ్య, ఉపాధ్యక్షులుగా డి మొగులయ్య, ఏ నరసింహులు, జనరల్ సెక్రెటరీగా కె భాను ప్రకాష్, సెక్రెటరీగా ఎల్ రాజశేఖర్, ట్రెజరర్ గా వి హనుమంతు, ఆర్గనైజర్ సెక్రెటరీగా పి బాలకృష్ణ, బి భీమయ్య, అడ్వైజర్ సెక్రెటరీగా జె వెంకటయ్య, ఎన్ బుచ్చయ్య, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా బి అంజి, డి శ్రీను జి వెంకటయ్య డి వెంకటేష్ పి భాస్కర్ సలహాదారులుగా వై రాములు, జంబు వెంకటయ్య, ఎక్స్ కృష్ణయ్య తదితరులను ఎన్నుకోవడం జరిగింది.

## అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను పట్టుకొని శిక్షించాలి

**ప్రజా సంఘాల నాయకులు కర్రె భరత్ కుమార్ దండు వెంకట్**



**క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల:** వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలంలోని పుట్టపాడు గ్రామంలో ప్రపంచ మేధావి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని శనివారం అర్ధరాత్రి గుర్తుతెలియని దుండగులు ధ్వంసం చేశారు. అట్టి విషయాన్ని తెలుసుకున్న ప్రజాసంఘాల నాయకులు కర్రె భరత్ కుమార్ దండు వెంకట్ పుట్టపాడు గ్రామ అధ్యక్షులు రాములు అంబేద్కర్ విగ్రహాన్ని వాసం చేసిన దుండగులను వెంటనే పట్టుకొని కఠినంగా శిక్షించాలని పోలీసులకు వివరించారు. ఇలాంటి దుశ్చర్య పునరావృతం కాకుండా చూడాలని పోలీసులకు విజ్ఞప్తి చేశారు. లేనిపక్షంలో మండల కేంద్రంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు అంబేద్కర్ యువజన సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మద్యం తాగి 329 మంది పట్టుబడ్డారు..

సిటీబ్యూరో, జూన్ 22 (నమస్తే తెలంగాణ): సైబరాబాద్ పోలీసులు శనివారం రాత్రి నిర్వహించిన డ్రంక్ అండ్ తనిఖీల్లో 329మంది మందుబాబులు పట్టుపడ్డారు. పట్టుబడిన వాహనదారుల్లో 248 మంది ద్విచక్రవాహనదారులు, 23 మంది త్రి చక్రవాహనదారులు, 54మంది నాలుగు చక్రాల వాహనదారులు, నలుగురు భారీ వాహనదారులు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ఇదిలా ఉండగా బ్రీత్ ఎనలైజర్ పరీక్షల్లో బీఏసీ రేంజింగ్ 35ఎంజీ/100ఎంఎల్ నుంచి 200ఎంజీ/100ఎంఎల్ మధ్యన 283మందికి, 200ఎంజీ/100ఎంఎల్ నుంచి 300ఎంజీ/100ఎంఎల్ మధ్య 37మందికి, 301ఎంజీ/100ఎంఎల్ నుంచి 500ఎంజీ/100ఎంఎల్ మధ్య 9మందికి బీఏసీ రేంజ్ ఉన్నట్లు సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు తెలిపారు. పట్టుబడిన నిందితులందరినీ న్యాయస్థానంలో హాజరు పరిచినట్లు వెల్లడించారు.



## పాల సంఘం చైర్మన్ గా ఆకుల లక్ష్మమ్మ అశోక్ ఏకగ్రీవం

**చౌటుప్పల్, క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మండలం, స్వాములవారి లింగోటం గ్రామంలో మదర్ డైరీ పాల ఉత్పత్తి దారుల సహకార సంఘం ఎన్నిక ఆదివారం నిర్వహించారు. చైర్మన్ గా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆకుల లక్ష్మమ్మ అశోక్, డైరెక్టర్లు గా బందేల చంద్రమ్మ, కేశెట్టి సుజాత లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ ఉప్పు భద్రయ్య, సింగిల్ విండో వైస్ చైర్మన్ చెన్నగోని అంజయ్య, దేవాలయ కమిటీ చైర్మన్ కుర్నాల వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు చేవెళ్లి శివకృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు బోడిగే ఆనంద్, బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు ఢిల్లీ మాధవరెడ్డి, బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు బాతరాజు యాదయ్య, మాజీ పాల సంఘం అధ్యక్షులు ఆకుల పద్మ, బీజేపీ నాయకులు రాధారపు సత్తయ్య, మల్లం రాములు, ఢిల్లీ మల్లారెడ్డి, ఆకుల శ్రీనివాస్, ఆకుల అశోక్, కేశెట్టి శ్రీను, బొగ్గుల ఇస్తారీ, బందెల చంద్రయ్య, బోడిగే ఆనంద్ తూర్పింటి శెంకర్, లోడే బిక్షం, చెన్నగోని వెంకటేష్, తూర్పింటి యాదయ్య, పాల సంఘం డైరెక్టర్లు, వివిధ పార్టీల అధ్యక్షులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, పాల ఉత్పత్తి దారులు, కొనుగోలు దార్లు, రైతులు, మహిళలు పాల్గొన్నారు.

## ధర్మాజీగూడెం లో సీసీ కెమెరాలు మానిటర్ టీవీ మరమ్మతులకు కృషి

**చౌటుప్పల్, క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మండలం, ధర్మాజీగూడెం గ్రామంలో బిజెపి గ్రామ శాఖ ఆధ్వర్యంలో గ్రామంలో ఉన్నటువంటి సీసీ కెమెరాలు, మనిటర్ టీవీ గత కొన్ని రోజులు గా పనిచేయడం లేదనే విషయాన్ని తెలుసుకుని బిజెపి గ్రామ శాఖ నిర్ణయం మేరకు గ్రామానికి చెందిన దుపెల్లి నరసమ్మ - వీరేశం దంపతుల సహాయ సహకారాలతో సీసీ కెమెరాలు మరమ్మతులు చేశారు. ఈ సందర్భంగా దుపెల్లి వీరేశం ను గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద బిజెపి గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు ఫక్కీరు శ్రీనివాస్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు గుణిగంటి స్వామి గౌడ్, ప్రధాన కార్యదర్శి పిసాటి దామోదర్ రెడ్డి, నాయకులు జక్కల శ్రీశైలం, పగిల్లా లింగారెడ్డి, కొంతం కృష్ణారెడ్డి, సుర్కంటి లింగారెడ్డి, వల్లబోతు యాదయ్య, అంబాల రాములు, ఏశవుని ఊషయ్య, పిసాటి నర్సిరెడ్డి, కొంతం సత్తిరెడ్డి, దుప్పెల్లి శ్రీకాంత్, గ్రామ కారోబార్ జంగం సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు.



# ఎస్ లింగోటం గ్రామంలో ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం

**- మండల అధ్యక్షులు బొడ్డు శ్రవణ్ కుమార్ మాదిగ**

**చౌటుప్పల్, క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం ఎస్ లింగోటం గ్రామంలో ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి మాదిగ పాల్గొని మాట్లాడుతూ... డెబ్బై ఎనిమిది యేండ్ల స్వతంత్ర భారతదేశంలో ముప్పై ఏళ్లుగా సజీవంగా నిలబడి లక్ష్యాన్ని ముద్దాడిన ఏకైక సామాజిక ఉద్యమం ఎమ్మార్పీఎస్ మాత్రమే అని, ఈ ముప్పై ఏళ్ల కాలంలో దండోరా జెండా సమస్త పీడిత అణగారిన వర్గాలకు అండగా నిలిచిందని అన్నారు. ఎమ్మార్పీఎస్ ఉద్యమం ఆవిర్భవించిన తరువాత , మంద కృష్ణ తన పేరు పక్కన మాదిగ అని చేర్చుకున్న తరువాత మాదిగ సమాజానికి ఎనలేని ధైర్యం కలిగింది అని అన్నారు. ఆ ధైర్యంతోనే మాదిగలంతా తమ పేరు పక్కన కులం పేరు చేర్చుకొని ఆత్మ గౌరవాన్ని చాటుకున్నారని అన్నారు. రాజ్యాంగంలో పొందుపరిచిన ఎస్సీ రిజర్వేషన్లు జనాభా ప్రాతిపదికన అందక పోవడం వల్లనే మాదిగలు అన్ని రంగాల్లో వెనుకబడిపోయారు కాబట్టే జనాభా ప్రాతిపదికన ఎస్సీ రిజర్వేషన్లు వర్గీకరించాలని మంద కృష్ణ మాదిగ నేతృత్వంలో ముప్పై ఏళ్ళు రాజీలేని పోరాటం సాగిందని అన్నారు. ఆ పోరాట ఫలితంగానే నేడు తెలంగాణ రాష్ట్రంలో వర్గీకరణ చట్టం అమలులోకి వచ్చిందని, దాని ద్వారా మాదిగలకు తొమ్మిది శాతం రిజర్వేషన్లు దక్కాయి అని తెలిపారు. ఎన్నో త్యాగాల ద్వారా సాధించుకున్న రిజర్వేషన్ ఫలాలు మాదిగ విద్యార్థులు నిరుద్యోగులు అందిపుచ్చుకొని అన్ని రంగాల్లో అభివృద్ధిలోకి రావాలని పిలుపునిచ్చారు. అలాగే ఎస్సీ వర్గీకరణతో పాటు ఆరోగ్యశ్రీ, వికలాంగులు, వృద్ధులు, వితంతువుల, ఒంటరి మహిళల పెన్షన్లు, తెలంగాణ అమరుల కుటుంబాలకు ఉద్యోగాలు, మహిళల భద్రత కోసం ఫాస్ట్ ట్రాక్ కోర్టులు మొదలగునవి ఎమ్మార్పీఎస్ సాధించి



అన్ని వర్గాలకు అండగా నిలిచిందని అన్నారు. కనుక దండోరా జెండా సమస్త అణగారిన వర్గాలకు అండగా ఉంటుందని అన్నారు. ఈ నేపథ్యంలో జూలై 7 న ఎమ్మార్పీఎస్ 31 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా చేసుకోవాలని అన్నారు. ప్రతి గ్రామంలో దండోరా జెండా ఆవిష్కరణలు చేయాలని పిలుపునిచ్చారు. ప్రతి గ్రామంలో సభలు జరిపి ఉద్యమానికి తోడుగా ఉన్న అన్ని కులాల పెద్దలను సత్కరించాలని అన్నారు. అనంతరం ఎస్ లింగోటం గ్రామంలో ఎమ్మార్పీఎస్ నూతన గ్రామ శాఖ కమిటీ ఎన్నుకోవడం జరిగింది. ఎస్ లింగోటం ఎమ్మార్పీఎస్ నూతన గ్రామ శాఖ అధ్యక్షునిగా చేగూరి శివకుమార్, ఉపాధ్యక్షుడిగా తూర్పింటి నవీన్ కూమార్, ప్రధాన కార్యదర్శిగా తూర్పిటి గణేష్, కార్యదర్శిగా పులిగిల్ల అనిల్, కోశాధికారిగా పిట్టల ఈశ్వర్ లను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి ఎర్ర గౌతమ్ మాదిగ, నాయకులు తూర్పింటి యాదయ్య, తూర్పింటి రాములు, తూర్పింటి బిక్షపతి, చేగూరి మల్లేష్, చేగురి శ్రీను, పిట్టల భిక్షమయ్య, పులిగిల్ల లింగస్వామి, పులిగిల్ల బిక్షపతి, బొగ్గుల ఇస్తారు, తూర్పింటి కిష్టయ్య , చేగురి నరసింహ, బండల నరసింహ, తూర్పుంటి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# అరకొరగా సర్వీస్ రోడ్ల పనులు

**చౌటుప్పల్, క్రైమ్ మిర్రర్:** చౌటుప్పల్ లో సర్వీస్ రోడ్ల పనులు అరకొరగా సాగుతున్నాయని, పూర్తి స్థాయిలో పూర్తి కావడం లేదని బిజెపి ఆధ్వర్యంలో సర్వీస్ రోడ్లు పర్యటించి సర్వీస్ రోడ్ల వెంట ఉన్న వ్యాపారులను, చిరు వ్యాపారులని కలిసి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం కడారి కల్పన మాట్లాడుతూ... జాతీయ రహదారి విస్తరణ పనులలో భాగంగా సర్వీస్ రోడ్ల నిర్మాణం చేపట్టినప్పటికీ, పలుచోట్ల పూర్తి కాకుండానే ఆగిపోయాయని, కొన్నిచోట్ల యూటర్న్ లు కూడా లేవని తెలిపారు. ముఖ్యంగా, కొన్ని ప్రాంతాలలో సర్వీస్ రోడ్లు అసలు వేయనేలేదని, కొన్నిచోట్ల పూర్తి కాకుండానే ఆగిపోయాయని, కొన్నిచోట్ల యూటర్న్ లు లేవని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. దీనివల్ల, వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు, ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని అన్నారు. ఈ ప్రాంతంలో ఉన్న ఎమ్మెల్యే, మంత్రి ఈ ఫ్లై ఓవర్ బ్రిడ్జి, సర్వీసు రోడ్ల నిర్మాణ ఆలస్యానికి కారకులు అన్నారు. కేంద్రం 114 కోట్లు విడుదల చేసినా పనులు నేటికీ ఆలస్యం అవుతున్నాయని ఎద్దేవా చేశారు. సంవత్సరం క్రితం మొదలైన సర్వీస్ రోడ్లు, సర్వీస్ రోడ్డు వెంట ఉన్న డ్రైనేజీ నిర్మాణం నాణ్యత లేకుండా నిర్మిస్తున్నారని సంబంధిత అధికారులకు భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఎన్నిసార్లు విన్నవించిన కదలిక లేదన్నారు. ఈ ఫ్లై ఓవర్ నిర్మాణం ఆలస్యం కావడంతో సర్వీసు రోడ్ల ఇరుకుగా మారి అనేక ప్రమాదాలు జరిగాయని, కొందరు క్షతగాత్రులుగా మిగిలారని అన్నారు. సర్వీస్ రోడ్డులో ఉన్న చిరు వ్యాపారులు జీవనోపాధి కోల్పోవుచున్నారు కాబట్టి వారికి వెంటనే సంతలో ఉన్న స్థలాన్ని కేటాయించాలని బీజేపీ పక్షాన డిమాండ్ చేశారు. అదేవిధంగా చిరు వ్యాపారుల నుండి ఎలాంటి రుసుములు వసూలు చేయవద్దని, మున్సిపల్ కమిషనర్ ఎలాంటి షరతులు లేకుండా మున్సిపల్ ఆఫీస్ పక్కన ఉన్న స్థలాన్ని చిరు వ్యాపారులకు ఇచ్చి వినియోగదారులు అందరూ ఒకే చోట అన్ని రకాల వస్తువులు కొనుగోలు చేసే విధంగా సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా చౌటుప్పల్ కు కేంద్ర ప్రభుత్వం అందించిన



అధ్యాధునిక దోబుగాట్లూ చౌటుప్పల్ మున్సిపల్ లో నిర్మాణానికి కోటీ 50 లక్షలు, మినీ ఫంక్షన్ హాల్ క్లబ్ కు, డి ఆర్ డి ఏ ద్వారా కోటి రూపాయలు, చౌటుప్పల్ నుండి సంగెం వరకు రోడ్డు విస్తరణకు 18 కోట్లు, పెద్ద కొండూరు గ్రామపంచాయతీ, మల్కాపురం అంగన్వాడి కేంద్రం, జై కేసారం అంగన్వాడీ కేంద్రం, పీపల్ పహాడ్, ఇతర గ్రామాలలో స్కూల్ ప్రహరీ గోడల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం నిధులు విడుదల చేసిందని అన్నారు. 63 పనులకు గాను యాదాద్రి భువనగిరి జిల్లాకు 8 కోట్ల 47 లక్షలు విడుదల చేసిందని తెలిపారు. మూడు సంవత్సరాల క్రితం సి ఎస్ ఆర్ ఫండ్ దివిస్ ద్వారా నాగులకుంట సుందరీకరణకు కోటి 30 లక్షలు కేటాయించిన విషయం ప్రజలకు తెలియజేస్తూ వాటి అవినీతిని వివరించారు. అలాగే భారీ వర్షాలు కురిస్తే చౌటుప్పల చెరువు నీరు ఎక్కడినుండి వెళ్లాలి అనేది ప్రశ్నార్థకంగా మారిందన్నారు. ఈ సమస్యకు నేటికీ ప్రజా ప్రతినిధులు కానీ అధికారులు కానీ దారి చూపలేకపో తున్నారన్నారు. దూడల బిక్షం గౌడ్, రమణగోని శంకర్, కైరంకొండ అశోక్, కంచర్ల గోవర్ధన్ రెడ్డి, చినుకని మల్లేశం, మాజీ కౌన్సిలర్ పోలోజు శ్రీధర్ బాబు, రిక్కల సుధాకర్ రెడ్డి, దిండు భాస్కర్, ఉబ్బు బిక్షపతి, కట్ట కృష్ణ, పబ్బు వంశీ, యాస అశోక్ రెడ్డి, కడారి ఐలయ్య, వనం ధనంజయ, గోశిక పురుషోత్తం, దశరథ, కృష్ణ, పబ్బతి శేఖర్, సాయి, బుడ్డ సురేష్, గుండెబోయిన వేణు, పాలం అశోక్, ఒంగాల రమాకాంత్, కానుగు కొండల్, ఉష్కాగుల నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.